క్లుప్తంగా...

నేడు, రేపు ఉచిత శిక్షణ

సనత్‌నగర్: బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఎస్సార్‌నగర్ జీహెచ్ఎంసీ ప్లేగ్రౌండ్ సమీపం లోని రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రక టనలో తెలిపారు. 7 సంవత్సరాల వయస్సు నుంచి 14 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు వ్యాయామ కసరత్తు, పరీక్షల భయం ఏవిధంగా అధిగమించాలి, సులభతర మైన మెడిటేషన్ విధానం, స్ఫూర్తిదాయక కథలు, మెదడుకు పదునుపెట్టే వినోదాత్మక గేమ్స్, పేపర్ క్రాఫ్ట్స్ ఇండోర్ గేమ్స్ కాంపి టీషన్ జరుగుతాయని వివరించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఆయా అంశాల్లో రెండు రోజుల పాటు శిక్షణ కొన సాగుతుందన్నారు. అలాగే 30న ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రత్యేక మెడిటేషన్ తరగతులు జరు గుతాయన్నారు. వివరాలకు 94917 46031 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

నేడు దళిత క్రైస్తవుల జాతీయ సదస్సు

రాంగోపాల్‌పేట్: ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉదయం 10 గంటలకు మిలీనియం ఎస్డీరోడ్డులోని మెథడిస్టు చర్చి ఆవరణలో దళిత క్రైస్తవుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ తెలం గాణ అధ్యక్షులు ఎన్ ప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎస్సీ, మైనార్టీ అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షులు వినోద్‌కుమార్, ఫుడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, ఒరుగంటి ఆనంద్, బిషప్స్, పాస్టర్లు, క్రైస్తవ ముఖ్య నాయకులు 33 జిల్లాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీలో శిక్షణ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ విద్యార్థు లకు మే 1వ తేదీ నుంచి సివిల్ సర్వీసెస్ అకా డమీలో శిక్షణ తరగతులు ప్రారంభంకా నున్నాయి. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1, 2, 3 ఉద్యోగాల రాత పరీక్షలకు సోమవారం మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7.30 గంటల వరకు విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

సంగీత సాధనాలపై ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు


సనత్‌నగర్: షాలోమ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌నగర్, కూకట్‌పల్లిలో ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆంస్థ నిర్వాహకులు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గిటార్, కీబోర్డు, వయోలిన్, పియానో, డ్రమ్స్, ఓకల్, ఆక్టాప్యాడ్స్, తబలా సంగీత సాధనాలపై 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ తరగతులు కూడా నిర్వ హిస్తామన్నారు. ఆసక్తిగలవారు 94408 79114 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. ఈ మేరకు బోర్డు కార్యాలయంలో బోర్డు సభ్యుడు రామకృష్ణ, అధికారులు దేవేం దర్, మహేందర్, అక్బర్ అలీతో కలిసి విలేకరు లతో మాట్లాడారు. ప్రధాన మంత్రి 'ఖేలో ఇం డియా' ప్రాజెక్టులో భాగంగా సికింద్రాబాద్ కం టోన్మెంట్‌లోనూ క్రీడాభివృద్ధికి తగిన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగం గా తొలివిడతలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మడ్‌ఫోర్ట్‌లోని హాకీ మైదానం, తిరుమలగిరి, బొల్లారం గ్రౌం డ్‌లలో ఆరు క్రీడాంశాల్లో సమ్మర్ క్యాంపులు కొనసాగుతాయన్నారు. ప్రస్తుతానికి క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, మార్షల్ ఆర్ట్స్, ఫిట్‌నెస్, యోగాలో నిష్ణాతులైన క్రీడాకారులతో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు.

దివ్యాంగులకు అవకాశాలు కల్పించాలి

- కేంద్ర సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్



దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేస్తున్న కేంద్ర మంత్రి ప్రతిమ భౌమిక్

కంటోన్మెంట్: దివ్యాంగులకు అన్ని రంగాల్లోనూ తగిన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయ మంత్రి ప్రతిమ భౌమిక్ అన్నారు. బోయిన్‌పల్లిలోని నీపెడ్ (దివ్యాంగ్జన్)ను శుక్రవారం ఆమె సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్‌లు, వీల్ చైర్‌లు పం పిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆకాంక్షలకు అను గుణంగా ఆత్మ నిర్భర్ భారత్ కలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు తగిన సహకారం అందించాలన్నారు.

సికింద్రాబాద్‌లో పనిచేయడం సంతృప్తినిచ్చింది

- నేడు పదవీ విరమణ పొందనున్న బోర్డు డిప్యూటీ సీఈఓ విజయ్ కుమార్
- సికింద్రాబాద్‌లో రిటైర్ అవుతున్న తొలి ఐడీఈఎస్ అధికారిగా రికార్డు



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం



విజయ్ కుమార్ బాలన్ నాయర్

కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని డిప్యూటీ సీఈఓ విజయ్ కుమార్ బాలన్ నాయర్ అన్నారు. మూడున్నరేళ్లుగా డిప్యూటీ సీఈఓగా పని చేస్తున్న ఆయన శనివారం పదవీ విరమణ చేయ నున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు చరిత్రలో ఇక్కడే పదవీ విరమణ చేయనున్న తొలి ఐడీఈఎస్ అధికారిగా ఆయన అరుదైన రికార్డు దక్కించుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయన సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ సికింద్రాబాద్ కం టోన్మెంట్‌లో తన అనుభవాలను పంచుకున్నారు.

క్లర్క్‌గా మొదలై..

దేశంలోని ప్రత్యేక పాలనా వ్యవస్థ కలిగిన కం టోన్మెంట్ బోర్డులలో సీఈఓ స్థాయి ఉద్యోగాలు మినహా కింది స్థాయి ఉద్యోగులంతా స్థాని కులే ఉంటారు. కేర ళకు చెందిన బాలన్ నాయర్ తండ్రి ఆర్మీ అధికారి వద్ద సహాయ కుడిగా పనిచేస్తూ పుణేలో స్థిరపడ్డారు. ఈ క్రమం లో పుణే కంటోన్మెంట్ బోర్డు క్లర్క్‌గా ఉద్యోగాన్ని సాధించారు. 2010లో డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసి ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (ఐడీఈఎస్) అధికారిగా పదోన్నతి పొందారు. తొలుత గ్వాలియర్ సీఈఓగా పనిచేసిన ఆయన ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలోనూ పని చేశారు. అనంతరం దస్‌పూర్, సాగర్, ఔరంగా బాద్ కంటోన్మెంట్‌లలో సీఈఓగా పనిచేసి 2019లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ డిప్యూటీ సీఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టారు. మూడున్నరేళ్ల పాటు పనిచేసిన ఆయన తన పనితీరుతో ఇటు ఉద్యోగు లతో పాటు ప్రజల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకు న్నారు. ముఖ్యంగా ఆఫీసు వ్యవహారాలతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలూ సమాంతరంగా నిర్వహిం చే వారు. భవన నిర్మాణ అనుమతుల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించే వారని పేరుంది. బోర్డు ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండి నడిపించే వారు. కరోనా సమయంలో నిరంతర ప్రజలను అప్రమత్తం చేస్తూ, తగిన సేవలు అందించడంలో బాలన్ నాయర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

- సాధారణంగా ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సరీ ్వసెస్ చెందిన అధికారులు మాత్రమే సికింద్రా బాద్ కంటోన్మెంట్‌లో సీఈఓ లేదా డీఈఓ లుగా పనిచేస్తారు. ఈ సర్వీసు ఉద్యోగులు తమ రిటైర్ మెంట్ సమయానికి సీనియర్ గ్రేడ్ లేదా హయ్యర్ అడ్మినిస్ట్రేషన్ గ్రేడ్ అధికా రులుగా పదోన్నతి పొందుతారు. ఈ క్రమంలో రక్షణ శాఖ డైరెక్టర్, ప్రిన్సిపల్ డైరెక్టర్ లేదా డైరె క్టర్ జనరల్ హోదాలో మాత్రమే రిటైర్ అవు తారు. అయితే బోర్డు కింది స్థాయి ఉద్యోగు లకు ప్రత్యేకంగా అర్హత పరీక్షలు నిర్వహించి సీనియర్ ఉద్యోగులను ఐడీఈఎస్ క్యాడర్‌కు ఎంపిక చేస్తారు. ఇలా పదోన్నతి పొందిన అధికారులు సీఈఓ హోదాలోనే రిటైర్ అవు తారు. విజయ్ కుమార్ బాలన్ నాయర్ ప్రమో షన్ ద్వారానే సీఈఓ కావడంతో అదే హోదాలో సికింద్రాబాద్‌లో రిటైర్ అవుతున్నారు. అలా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో రిటైర్ అవు తున్న తొలి ఐడీఈఎస్ అధికారిగా రికార్డు సృ ష్టించనున్నారు.

ప్రజల సంతోషమే ముఖ్యం



అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్‌పేట: గాయత్రీనగర్ కాలనీ వాసులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.అమీర్‌పేట డివిజన్‌లో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నూతన పోలీస్‌స్టేషన్ వద్ద రూ.19 లక్షల వ్యయంతో ఫుట్‌పాత్ నిర్మాణం ,కెకె రెసిడెన్సీ వద్ద రూ.19.50తో సీసీరోడ్డు, బౌద్ధనగ ర్‌లో సివరేజి పైప్‌లైన్,ఈడబ్ల్యుఎస్ కాలనీలో మంచినీటి పైప్‌లైన్ వస్తున్నట్లు చెప్పారు. సనత్‌న గర్ నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు అనేకం పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించామన్నారు. కార్యక్రమంలో జోనల్ కమీ షనర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న మంత్రి తలసాని



అమీర్‌పేట : ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పూజలు ప్రత్యేక పూజలు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి శుక్రవారం స్వామి వారిని దర్శించుకున్నారు.

కార్పొరేటర్ బస్తీబాట



బస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర

రాంగోపాల్‌పేట్: రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరే టర్ శుక్రవారం చీర సుచిత్ర డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో బస్తీబాట నిర్వహించారు. ఆయా ప్రాం తాల్లో తిరిగి బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ సమస్యలను కార్పొరేటర్‌కు వివరించారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు ఆకుల ప్రతాప్, దుర్గా ప్రసాద్, శ్రీనివాస్, అశ్విని, నిర్మల, ఆశ, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నాన్న ఆశయాలను నెరవేరుస్తా: లాస్య నందిత

రాంగోపాల్‌పేట్: కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని స మస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే తన తండ్రి సాయన్న ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆ యన కుమార్తె లాస్య నందిత అన్నారు. శుక్రవారం ఆమె మోండా మార్కెట్ డివిజన్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ స్ట్రీట్, మనోహర్ థియేటర్, సంతోషీమాత దేవాలయం, బ్లూ సీ హోటల్, మసీద్ లైన్ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె పాదయాత్ర చేపట్టారు. స్థానికులు డ్రైనేజీ, మంచి నీటి సమస్యల గురించి ఆమె దృష్టికి తెచ్చారు.



బస్తీలో పర్యటిస్తున్న లాస్య నందిత

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ పత్రాలు అందజేత



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు

చిలకలగూడ : నిరుపేదలకు మెరుగైన వైద్యసే వలు అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారా వుగౌడ్ అన్నారు. సీతాఫల్‌మండి క్యాంపు కార్యా లయంలో శుక్రవారం సీతాఫల్‌మండి, అశోక్‌నగ ర్‌లకు చెందిన శ్రీధరన్, బేబీస్నేహలకు రూ. 4 లక్షల విలువైన సీఎంఆర్ఎస్ మంజూరు పత్రా లను అందించారు. కార్పొరేటర్ సామల హేమ, సునీత పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధమైన విధానం...జీవిత ఉన్నతికి మార్గం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. మాధవీదేవీ



జస్టిస్ మాధవీదేవీని సత్కరించిన క్యాట్ ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్: ప్రణాళికబద్ధమైన జీవన విధానం తో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోడానికి మార్గం సుగమనం అవుతుందని పలువురు వక్తలు పేర్కొ న్నారు. క్యాట్ (సెంట్రల్ అడ్మిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ అడ్వకేట్స్ బార్ అసోసియేషన్) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ పి. మాధవిదేవిని కవాడిగూడ సీజీఓ టవర్స్‌లో ఘనం గా సత్కరించారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తనకు కుటుంబ వ్యవస్థలోని సాధక బాధలు బాగా తెలుసన్నారు. కుటుంబ ఆర్థికస్థితి గతుల ప్రభావం తన చదువుపై పడకుండా తన తల్లిదండ్రులు ఎంతో ప్రొత్సహించారని వివరిం చారు. కార్యక్రమంలో తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు టి. హనుమంతరెడ్డి, క్యాట్ సభ్యులు బి. ఆనంద్, జ్యూడిషిల్ మెంబర్ సుది రంజన్‌మిశ్రా పాల్గొన్నారు.

3 నుంచి నిరుద్యోగ భరోసా బస్సుయాత్ర



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈటల రాజేందర్

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా నిరు ద్యోగ భరోసా బస్సుయాత్రను చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మిడతపల్లి విజయ్‌కు మార్ తెలిపారు. శుక్రవారం బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసంలో బస్సుయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి బస్సుయాత్ర విజయవం తం కావాలని ఆకాంక్షించిన్నట్లు తెలిపారు. టీఎస్ జాక్, ఓయూ జేఏసీ, నిరుద్యోగ జేఏసీల ఆధ్వ ర్యంలో వచ్చే నెల 3న ఉదయం ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీ నుంచి బస్సుయాత్రను ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, విశ్వవిద్యాలయాలలో యాత్రను కొనసాగించను న్నట్లు వివరించారు.

నెలలు గడుస్తున్నా పనులు మాత్రం సాగడం లేదు

- కార్పొరేటర్ చీర సుచిత్రశ్రీకాంత్ ఆగ్రహం

పద్మారావునగర్: సికింద్రాబాద్ ఓల్డ్‌గాస్ మం డిలో రోడ్డు నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమ వుతాయి....తవ్వకాలు చేపట్టి నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ముందుకు సాగడం లేదని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కార్పొరేటర్ చీర సుచిత్రశ్రీ కాంత్ ఓల్డ్‌గాస్ మండి రోడ్డు తవ్వకాలు ఉన్న ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సం దర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన రోడ్డు నిర్మాణం కోసం తవ్వకాలు సాగించి సుమారు 5 నెలల కావ స్తున్నా పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేద న్నారు. రోడ్డుపై తవ్వకాల కారణంగా స్థానిక వ్యాపారులు, పాదచారులు రాకపోకలు సాగిం చలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆమె ఈఈ సుదర్శన్‌ను కోరారు. జీహెచ్ఎంసీ ఏఈ తిరుమ లేష్, చీర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల రెగ్యులరైజేషన్ దరఖాస్తు గడువు పెంచాలి



వినతిపత్రం సమర్పిస్తున్న అడ్డగుట్ట ఫౌండర్స్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు

అడ్డగుట్ట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇళ్ల రెగ్యులరై జేషన్ దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని అడ్డగుట్ట ఫౌండర్స్ అండ్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు ఎస్. యాదగిరి కోరారు. ఈ మేరకు శుక్రవారం మారేడుపల్లి మండల కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా యాద గిరి మాట్లాడుతూ ఈ నెల ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 58, 59 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో ఏళ్ల తరబడి నివాసముంటున్న వాళ్లు రెగ్యులరైజ్ చేసుకునే వీలు కల్పిందన్నారు. కాని, ఈ నెల 30వ తేదీలో దరఖాస్తు గడువు ముగియనుందన్నారు. చాలా మంది పేద, మధ్య తరగతి ప్రజలు ఇంకా దరఖాస్తు చేసుకోలేద ని, అటువంటి వారి సౌకర్యార్థం దరఖాస్తు గడువు పెంచాలంటూ విన్నవించుకున్నారు.

రూ. 40 లక్షల వ్యయంతో నాలా పూడికతీత

చిలకలగూడ : సీతాఫల్‌మండి డివిజన్‌లో సుమారు రూ.40 లక్షల వ్యయంతో నాలా పూడికతీత పనులు చేపట్టామని స్థానిక కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం మహ్మద్ గూడ ప్రాంతంలో పూడికతీత పనులను పరిశీలించారు. ప్రీ మాన్‌సూన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, నాలా పూడికతీతతో వరదముంపు సమస్య తప్పుతుందన్నారు. జలమండలి డీజీఎం కృష్ణ, సెక్షన్ మేనేజర్ నవ్య, జీహెచ్ఎం సీ ఏఈ కౌషిక్, బీఆర్ఎస్ నాయకులు జకీర్, రహీమ్, పాషాలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

అడ్డగుట్ట: బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉం దని మారేడుపల్లి ఎమ్మార్వో మాధవి రెడ్డి అన్నారు. శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, తెలంగాణ తల్లుల సంఘం సభ్యులు మారేడుపల్లి ఎమ్మార్వోను బాల్య వివాహాల నిర్మూలన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మార్వో మాధవి రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల్లోపు అబ్బాయిలకు పెళ్లి చేసే తల్లిదండ్రులు, సహకరించిన, ప్రోత్సహించిన వారందరూ చట్టరిత్యా శిక్షార్హులేనన్నారు.

'కస్టోడియల్ డెత్‌పై న్యాయస్థానం విచారణకు స్వీకరించింది'

అడ్డగుట్ట: తుకారాంగేట్ కస్టోడియల్ డెత్‌పై న్యాయస్థానం విచారణకు స్వీకరిం చిందని పౌర హక్కుల సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 25న తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్లో జరిగిన చిరంజీవి కస్టోడియల్ డెత్ పై న్యాయ విచారణ కోరతూ శుక్రవారం సికింద్రాబాద్లోద్‌లోని 22వ ఆదనపు చీఫ్ మెట్రోపాటిలన్ మెజిస్ట్రేట్ దగ్గర పౌర హక్కుల సంఘం కేసు వేసిందన్నారు. నేర విచారణ(సీఆర్పీసీ)లో సవరించిన 176(1) చట్టం ప్రకారంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ రాతపూర్వకంగా వేసిన ఫిర్యాదును కోర్టు విచారణకు స్వీకరించిందని తెలిపారు.

చేతకాని పాలకులు తప్పుకోవాలి



కలుషిత జలాలను గుర్తిస్తున్న జలమండలి సిబ్బంది



కలుషిత జలాలకు కారణంగా భావిస్తున్న ఐరన్ పైప్‌లైన్ తొలగిస్తున్న దృశ్యం



చింతబావి బస్తీలో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

చిలకలగూడ: కలుషిత జలాలు సరఫరా అయి బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నా పట్టించుకోని పాలకులు, అధికా రులు విధుల నుంచి తప్పుకోవాలని పలువురు బీజేపీ నాయకులు ధ్వజమె త్తారు. చింతబావిలో పర్యటించి బాధితు లను పరామర్శించారు. వారి నిర్లక్ష్యధోరణి వలనే వందలాది మంది అస్వస్థతకు గురై మంచాన పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి, నాగే శ్వరరెడ్డి, వీరన్న, శ్రీధర్, ప్రభుగుప్తా, శారద, కీర్తి హర్షకిరణ్, హరి, మంజుల, రాజేష్‌లు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం తోనే కలుషిత జలాల సరఫరా: సీపీఐ

మెట్టుగూడ డివిజన్ చింతబావిలో కలుషిత జలాల సరఫరాకు జలమండలి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే కార ణమని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంప ల్లి శ్రీనివాస్ ఆరోపించారు. సీపీఐ నాయ కులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం చింత బావిబస్తీలో పర్యటించి అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించారు. తరుచు కలుషితజలాలు సరఫరా అవుతున్నా స్థానిక కార్పొరేటర్, అధికారులు స్పందించకపో వడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సీపీఐ నాయకులు ఉమ ర్‌ఖాన్, కొమరెల్లి బాబు, సోమయ, షేక్‌ల తీఫ్, యాదగిరి, రమేష్, వెంకటయ్య, ఆంజ నేయులు పాల్గొన్నారు.

లాకప్ డెత్‌కు బాధ్యులైన పోలీసులను విధుల నుంచి తొలగించాలి



వినతిపత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అడ్డగుట్ట: తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్‌కు బాధ్యులైన పోలీస్ అధికారులను వెం టనే విధుల నుంచి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నగర దళిత అధ్యక్షులు రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నార్త్‌జోన్ డీసీపీ ఆఫీసులో వినతిపత్రం సమర్పించారు. లాకప్ డెత్‌కు కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఓయూలో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం



సావనీరును ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్‌లో అభివృద్ధి చెందుతున్న ధోరణలు అనే అంశంపై 2వ అంతర్జా తీయ సదస్సు ప్రారంభమైంది. శుక్రవారం ఇంజినీరింగ్ కాలేజీ అసెంబ్లీ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి వీసీ ప్రొ.రవీందర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొ.లిం బాద్రి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభించి మాట్లా డారు. విద్యా సంస్థలు పరిశ్రమల నడుమ సంబంధాలు మెరుగుపడాలని, విద్యార్థుల పై విద్యపరమైన ఒత్తిడి తగ్గించాలని ప్రొ.లింబాద్రి పేర్కొన్నారు. ఇంజినీరింగ్ రంగంలో అత్యధునిక సాంకేతిక అంశాల పై ఓయూ మాజీ వీసీ, అనురాగ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.రాంచంద్రం చర్చించారు.